
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## కెజిబివీల్లో పోస్టుల భర్తీకి నేడు ధృవపత్రాల పరిశీలన

**నెల్లూరు,జూన్23 ప్రభాతవార్త-విద్య** ఉమ్మడి నెల్లూరు జిల్లా పరిధిలోని 10 కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాలు(కెజిబివి)లల్లో ఖాళీగాఉన్న 42 బోధనా సిబ్బందికి సంబందించి దరఖాస్తు దారుల్లోఅర్హత గలిగిన వారికి నేడు, రేపు తమ కార్యాలయంలో ధృవపత్రాల పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టనున్నామని సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ సిహెచ్.ఉషారాణి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అర్హతకలిగిన అభ్యర్థుల జాబితాను తమ కార్యాలయ నోటీసుబోర్డులో ఉంచటం జరిగిందని ఆమె పేర్కొన్నారు.

## రాజరాజేశ్వరి సన్నిధిలో నల్లంగు నృత్య నీరాజనం



**నెల్లూరు,జూన్23 ప్రభాతవార్త-విద్య** నగరానికి చెందిన నృత్యకారిణి నల్లంగు భవ్యహాసిని మహా సంకల్పదీక్షలో భాగంగా శుక్రవారం ఆమె నగరంలోని స్థానిక దర్గామిట్ట శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో మూడు గంటలపాటు నిర్విరామంగా నృత్యప్రదర్శన గావించి చూపరులను మంత్రముగ్దులను చేసింది. తోలుత ఈ నిర్విరామ నృత్య ప్రదర్శనను ఆలయ కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసులురెడ్డి, ప్రధాన అర్చకులు రఘురామమూర్తి, భవ్యహాసిని తల్లిదండ్రులు చెంచులక్ష్మీ, సునీల్ కుమార్లు జ్యోతిప్రజ్వల గావించి ప్రారంహించారు. సందర్భంగా ఆలయ కార్యనిర్వహణ అధికారి మాట్లాడుతు నృత్యంపై ఉన్న మక్కుతో 12ఏళ్ల చిన్నారి ఇన్ని రోజులపాటూ నిర్విరామ నృత్యప్రదర్శలను చేయటం అభినందనీయమన్నారు. దేవదామూర్తుల ఆశీర్వాదాలతో ఈ చిన్నారి రానున్న రోజుల్లో ఉత్తమ నృత్యకారిణిగా నిలవాలనా ఆయన ఆశీర్వదించారు. హాసిని తల్లిదండ్రులు మాట్లాడుతు ఇప్పటికే తమ కుమార్తే మహాసంకల్పంలో భాగంగా నగరంలోని నాలుగుక్షేత్రాల్లో దిగ్విజయంగా నృత్యప్రదర్శన గావించిందన్నారు. వచ్చే నెల మూడున దర్గామిట్ట అష్టలక్ష్మీ ఆలయంలో ఈ నిర్విరామ నృత్యప్రదర్శ ఏర్పాటుచేసేందుకు అనుమతులు తీసుకున్నామని తెలిపారు. శాస్త్రీయ నృత్యంపై ఉన్న తమ చిన్నారి మక్కువను అర్థంచేసుకుని ఆదిశగా ప్రోత్సహించామని, అందరూ ఈ నృత్య ప్రదర్శనను తిలకించి విజయవంతం చేయ్యాలని కోరారు. అనంతరం భవ్యశ్రీతోపాటూ కళాదీప్తి విద్యార్థులైనవేద అక్షయ, హనీషా, గ్రీషజత, దేదీప్య,విశ్వతేజ, పర్ణిక, హాన్విక, శుభంజలి, రితురాయల్స్ ప్రదర్శించిన ప్రదర్శలను అందరికి ఆకట్టుకునా న్నయి. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వర్ణాల చెరువు ఘాట్ పారిశుధ్య పనులను పరిశీలించిన మేయర్



**నెల్లూరు కార్పొరేషన్, జూన్23, ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని దర్గామిట్ట బారాషాహీద్ దర్గా స్వర్ణాల చెరువు నందు గుర్రపుడెక్క ఎక్కువగా చేరుకుని అపరిశుభ్రంగా ఉందని,స్వర్ణాల చెరువు సమస్యను పరిష్కరించాలని మేయర్‌కు ముస్లిం మతపెద్దలు ఇచ్చిన వినతిపత్రం మేరకు బారాషహీద్ దర్గా స్వర్ణాల ఘాట్ ప్రాంతంలోని పారిశుధ్య పనులను మేయర్ స్రవంతిజయవర్ధన్ శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బారాషాహీద్ దర్గా జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపును పొందిందని మతస్తుల చేత ఆరాధింపబడతున్నదని తెలిపారు.ఆద్యాత్మికతతోపాటు పర్యాటక ప్రదేశంగా విశేషంగా ఆకర్షిస్తూ నెల్లూరు నగర ప్రజలకు ఆహ్లాదకరమైన విడిది కేంద్రంగా స్వర్ణాల ఘాట్ పరిసరాలు నిలిచాయని మేయర్ వెల్లడించారు.అయితే ఇటీవల స్వర్ణాల చెరువు పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని,పారిశుధ్య నిర్వహణ చేపట్టాలన్న ముస్లిం మతపెద్దలుల వినతిమేరకు ప్రాంగణాన్ని సందర్శించామని మేయర్ తెలిపారు.స్వర్ణాల చెరువు ఘాట్ వద్ద గుర్రపుడెక్కను తొలగించి,చెత్త వ్యర్థాలను శుభ్రపరిచి ప్రతిరోజూ పర్యవేక్షించాలని అధికారులను మేయర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు,ఈద్గా కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు బస్‌స్టేషన్‌ను ప్రారంభించిన విశ్వరూప్



**ఆత్మకూరు,జూన్23ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణంలో ఎంజిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 4.5కోట్ల రూపాయలతో నిర్మించిన దివంగత నేత మేకపాటి గౌతంరెడ్డి మెమోరియల్ మున్సిపల్ బస్టాండ్‌ను రాష్ట్ర రవాణాశాఖామంత్రి విశ్వరూప్ ప్రారంభించారు. బస్టాండ్‌బయట నిర్మించిన దివంగత నేత మేకపాటి గౌతంరెడ్డి విగ్రహాన్ని డిప్యూటీ సిఎం నారాయణస్వామి ఆవిష్కరించారు.

**ఆత్మకూరు లో జనసముద్రమైన వైసిపి బహిరంగ సభ**

ఆత్మకూరు పట్టణంలో వైఎస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలో వేల సంఖ్యలో జనాలు హాజరయ్యారు. దివంగత నేత మేకపాటి గౌతంరెడ్డి మరణానంతరం ఆయన ఆశయాలకు అనుగుణంగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని , యువగళం పాదయాత్రలో భాగంగా నారా లోకేష్ స్థానిక ఎమ్మెల్యేపై చేసిన విమర్శలకు ధీటుగా సమాధానం ఇచ్చారు. నియోజకవర్గ పరిధిలోనే వైసిపి నాయకులు సమన్వయంతో భారీ జనసందోహం మధ్య పూర్తిస్థాయిలో ఈసభ విజయవంతమైంది.

## దేశానికే జగన్ పాలన ఆదర్శం: డిప్యూటీ సిఎం నారాయణస్వామి



**ఆత్మకూరు,జూన్23ప్రభాతవార్త:** భారతదేశ రాజకీయ చరిత్రలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర డిప్యూటీ సిఎం , ఎక్సైజ్ శాఖామంత్రి ఎం.నారాయణస్వామి పేర్కొన్నారు. ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరుజిల్లా ఆత్మకూరు పట్టణంలో మేకపాటి వి క్రమ్ రెడ్డి మున్సిపల్ బస్టాండ్‌ను శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో నారాయణస్వామి మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పరిపాలనకు భిన్నంగా బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం సరికొత్త పథకాలను ప్రవేశపెట్టి చరిత్ర సృష్టించారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌పాలనలోనే బడుగు, బలహీన వర్గాలు అనేక పథకాల ద్వారా లబ్ధిపొందారన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్ విద్యాలయాలకు ధీటుగా తీర్చి దిద్ది నాడు-నేడు, విద్యాదీవెన, వసతిదీవెన, అమ్మఒడి వంటి పథకాలతో రాష్ట్ర విద్యావ్యవస్థలో సమూలమై న మార్పులకు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. దివంగత మంత్రి గౌతంరెడ్డి ఐదుశాఖల మంత్రిగా రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగులకు శాశ్వతమైన ఉద్యోగాలు కల్పించి నిరుద్యోగ సమస్యను పారద్రోలాలని అనునిత్యం కృషి చేశారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితో అత్యంత సన్నిహితంగా, కాబినేట్ సహచర మంత్రులతో ఆప్యాయత, అన్యోన్యంగా గడిపారన్నారు. ఆయనతో గడిపిన మధురానుభూతులను నెమరువేసుకుంటూ ముందుకుపోతున్నా మన్నారు. గౌతంరెడ్డి పేరుమీద బస్టాండు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొనడం ఆయన విగ్రహాన్ని తన చేతులమీదుగా ఆవిష్కరించడం తనకు జీవితంలో మరిచిపోలేని మధురానుభూతి అన్నారు. మేకపాటి కుటుంబ సభ్యులకు తాను జీవితాంతం రుణపడి ఉంటానన్నారు.

రాష్ట్ర రవాణాశాఖామంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 175నియోజకవర్గాల్లో ఎక్కడా లేనివిధంగా మేకపాటి కుటుంబం ఎంజిఆర్ ఫౌండేషన్, ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం ఆధ్వర్యంలో నాలుగున్నర కోట్ల విలువైన మున్సిపల్ బస్టాండ్‌ను ప్రారంభించడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ఈ నాలుగున్నరకోటి వ్యయంలో తమ శాఖ తరపున ఒక్కరూపాయి కి వాటా లేదన్నారు. హైటెక్ ఆధునిక హంగులతో సకల సౌకర్యాలతో ఈ బస్‌స్టేషన్‌ను నిర్మించారన్నారు. 30వాణిజ్య గదులు, 8బస్సువేలతో ఈ బస్‌స్టేషన్ నిర్మాణం అయ్యిందన్నారు. స్థానిక శాసనసభ్యులు విక్రమ్‌రెడ్డి కోరికమేరకు వారం రోజుల వ్యవధిలోనే హైదరాబాదు, బెంగుళూరు, విశాఖపట్నంలకు ఆత్మకూరు నుంచి 3ఎయిర్‌బస్సులను ఏర్పాటు చేస్తామని ఆయన సభాముఖ్యంగా తెలిపారు. రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యునిగా మేకపాటి విక్రమ్‌రెడ్డి శుక్రవారం నాటితో ఏడాది పదవీకాలం పూర్తికావడం, ఈ అనతికాలంలోనే దివంగత నేత గౌతంరెడ్డి ఆశయాల సాధనకు నడుం భిగించి ముందకు పోతుండడం అభినందనీయమన్నారు.

నియోజకవర్గంలో దివంగత నేత మేకపాటి గౌతంరెడ్డి ఆశయాలను, కలలను సాకారం చేసేందుకు జిల్లా మంత్రిగా తాను మేకపాటి కుటుంబానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటానని సభా ముఖంగా తెలిపారు. నియోజకవర్గ కేంద్రమైన ఆత్మకూరులో గౌతంరెడ్డి ఇచ్చిన హామీ మేరకు మేకపాటి కుటుంబం ఎంజిఆర్ ఫౌండేషన్ ద్వారా నాలుగున్నర కోట్ల వ్యయంతో ఈ బస్‌స్టేషన్‌ను నిర్మించడం మేకపాటి కుటుంబానికి ఆత్మకూరు నియోజకవర్గం మీద ఉన్న ప్రేమ, అభిమానాలు స్పష్టమవుతున్నాయన్నారు. స్థానిక ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి విజ్ఞప్తి మేరకు నియోజకవర్గంలోని ఆరు మండల కేంద్రాల్లో ఆరు వ్యవసాయ శాఖ తరపున గోడౌన్‌లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గానికి వ్యవసాయశాఖ తరపున కావాల్సిన సౌకర్యాలను, ఇతర కార్యకలాపాలను పూర్తిచేసేందుకు తాను ఎప్పుడూ ముందుంటానన్నారు.

ఈకార్యక్రమంలో జిల్లా వైసిపి అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి, సూళ్ళూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య, జిల్లాపరిషత్ ఛైర్మెన్ ఆనం అరుణమ్మ, జిల్లా కలెక్టర్ హరినాయణన్, ఎస్పీ ఎం.తిరుమలేశ్వర్‌రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు రాజమోహన్‌రెడ్డి, రాష్ట్రంలోని పలువురు శాసనసభ్యులు, పలువురు ఎమ్మెల్సీలు , మేకపాటి కుటుంబ సభ్యులు మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, దివంగతనేత మేకపాటి గౌతంరెడ్డి సతీమణి కీర్తిరెడ్డి, కుమారుడు అర్జున్‌రెడ్డి, కుమార్తె అనన్యారెడ్డి, నియోజకవర్గ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలసంఖ్యలో పాల్గొన్నారు.



## చెలరేగిపోతున్న మట్టి మాఫియా

**గుడ్లూరు, జూన్23, ప్రభాతవార్త** మండల పరిధిలోని చేవూరు గ్రామంలోని మట్టి మాఫియా చెలరేగిపోతున్నారు.ఒక్క చేవూరులోనేకాకుండా మండలం మొత్తం మట్టి మాఫియా పరిస్థితి ఇలానే ఉంది.రెండు రోజుల క్రితం తెట్టు చెరువులో గ్రావులను తరలిస్తున్న ఒక జేసీబీని గుడ్లూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.అదేవిధంగా మండలంలో ప్రతి చెరువులోనూ మట్టి పరిస్థితి ఇలానే ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయంపై పలువురు రెవెన్యూ అధికారులకి మైనింగ్ అధికారులకి విషయం తెలియపరిచినప్పటికీ మైనింగ్ అధికారులు అయితే అసలు పట్టించుకోవడంలేదని,మీ ఊరు రాజకీయాలు మాకు చెప్పొద్దని తీసిపారేస్తున్నారు. ఈ విషయంపై నరపజలు ఏం చేయాలో అర్థంకాని ఆయోమయ పరిస్థితిలో పడుతున్నారు.



## జూలై 1 నుంచి నెల పాటు జగనన్న సురక్ష కార్యక్రమం

**నెల్లూరు కార్పొరేషన్,జూన్23,ప్రభాతవార్త** గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారులు జూలై1 నుంచి నెలరోజుల పాటు ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలను తెలుసుకుని వాటిని సత్వరం పరిష్కరించాలన్నదే జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని జిల్లావ్యాప్తంగా పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమం నిర్వహించు కోనున్నట్లు కలెక్టర్ హరినారాయణన్ తెలిపారు. శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమ ప్రారంభం అనంతరం ఏపి బోర్డు ఆఫ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ నెదురుమల్లి రాంకుమార్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ప్రతినిత్యం రాష్ట్ర ప్రజల సంక్షేమం,అభివృద్ధి కోసం కృషి చేస్తూ ఆలోచించే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష అనే వినూత్నమైన కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారన్నారు.




కలెక్టర్ మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన సమస్యలు పరిష్కారం కాకపోతే జగనన్న సురక్ష కార్యక్రమంలో సాధ్యమవుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో పరిపాలనా పరంగా ఎన్నో మార్పులకు శ్రీకారం చుడుతూ,జగన్మోహన్‌రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి రెండువేల జనాభాకు ఒక గ్రామ,వార్డు సచివాలయాన్ని ఏర్పాటు చేసి ఇంటివద్దకే పరిపాలనను తీసుకురావడం జరిగిందాన్నరు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న జగనన్న సురక్షా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.శాసనమండలి సభ్యులు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య,వైద్యం,వ్యవసాయ రంగాలకు అత్యంత ప్రధాన్యత నిస్తూ పేదప్రజల సంక్షేమానికి అనేక పథకాలు చేపట్టినట్లు తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించాలనే లక్ష్యంతో సీఎం జగన్మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా నెలరోజుల పాటు అధికారులే ప్రజల వద్దకు వచ్చి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు.జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని అర్హులైన లబ్ధిదారులకు పథకాలు పొందాలని చంద్రశేఖర్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## అక్రమ గ్రావెల్ తరలింపుకు అడ్డుకట్ట వేసేంత వరకు పోరాటం సాగిస్తాం

**కావలి, జూన్ 23 ప్రభాతవార్త** కావలి ప్రాంతంలో అక్రమ గ్రావెల్ తరలింపుకు అడ్డుకట్ట వేసేంత వరకు పోరాటం ఆగదని, మళ్ళీ మళ్లీ కార్యాలయాలను ముట్టడిస్తామని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. కావలిలో గ్రావెల్ మాఫియాకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మాలేపాటి నాయకత్వంలో కావలి తహశీల్దార్ కార్యాలయాన్ని టిడిపి నేతలతో, కార్యకర్తలతో ముట్టడించారు. తహశీల్దార్ కార్యాలయంలో మూడు గంటల పాటు కింద కూర్చొని మాలేపాటి తీవ్ర సంచలనం సృష్టించారు. కావలి తహశీల్దార్ మాధవరెడ్డి ఇక్కడికి వచ్చి మా వినతి పత్రం తీసుకునేదాకా బైఠాయింపు కొనసాగిస్తామని తిష్టవేశారు. ఉదయం 11.30 గంటలకు టిడిపి నేతలతో, కార్యకర్తలతో మాలేపాటి తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లారు. తహశీల్దార్ మాధవరెడ్డి లేకపోవడంతో ఆయన వచ్చే దాకా ఇక్కడే కింద కూర్చొని వుంటామని బైఠాయించారు. ఎట్టకేలకు మధ్యాహ్నం 2.30 గంటల ప్రాంతంలో తహశీల్దార్ కార్యాలయానికి వచ్చారు. భారీ పోలీస్ బలగాల మధ్య తహశీల్దార్‌కు మాలేపాటి వినతి పత్రం ఇచ్చారు. అక్కడే వంటావార్పు కార్యక్రమం పెట్టి అందరికి భోజనాలు మాలేపాటి ఏర్పాటు చేశారు. మూడు గంటల పాటు పోలీస్ పహరా మధ్య సాగిన ముట్టడి, బైఠాయింపు కార్యక్రమం క్షణం క్షణం ఉద్రిక్తతలు కొనసాగాయి. సిఐలు, డిప్యూటీ తహశీల్దార్‌లు ఎంత మంది చెప్పినా తహశీల్దార్ వచ్చే దాకా లేచేదే లేదని దేనికైనా సిద్ధమేనని మాలేపాటి భీష్మించుకోవడం తీవ్ర చర్చనీయాంశమైంది. తహశీల్దార్ రావడంతో పోలీసులు ఊపిరిపీల్చుకున్నట్లయింది. అనంతరం మీడియాతో మాట్లాడారు. కావలిలోని అన్ని శాఖలకు ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఏకైక అధికారి అని దుయ్యబట్టారు. కావలి ప్రాంతం



నుంచి రోజుకు 500 టిప్పర్ల గ్రావెల్ అక్రమంగా తరలిపోతుందన్నారు. తిప్పలు, చెరువులు, కొండల్లో పెద్దపెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదాలకు నిలయాలుగా మారాయన్నారు. ఎన్ని ధర్నాలు చేసినా, అర్జీలు ఇచ్చినా అధికారులు స్పందించకపోవడం యథేచ్ఛగా గ్రావెల్ మాఫియా రాజ్యమేలుతుందన్నారు. దీంతో అధికారుల కార్యాలయాలను ముట్టడించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రజల డబ్బుతో ఈ అధికారులు జీతాలు తీసుకుంటూ ఎమ్మెల్యేకు అడుగుమడుగులు వత్తుతూ అవినీతిని పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నారన్నారు. ఈ ఎమ్మెల్యే సకల శాఖల్లో దోపిడీ చేస్తున్నారన్నారు. పంచభూతాలను కూడా వదిలిపెట్టడం లేదన్నారు. రోజుకు 20 లక్షల రూపాయల గ్రావెల్ అక్రమంగా తరలిపోతుందన్నారు. ఎమ్మెల్యేకి, రెవెన్యూ,మైనింగ్, పోలీస్ శాఖలకు ఈ గ్రావెల్ దోపిడీలో ఎవరెవరికి ఎంత వాటా వుందో ప్రజలకు తెలియజేయాలన్నారు. కావలికి ఇదేమి ఖర్మ అని ప్రశ్నించారు. అవినీతిని ప్రోత్సహిస్తూ తప్పుడు కేసులు పెడుతూ అక్రమ గ్రావెల్ మాఫియాకు అండగా వున్న అధికారులందరికి త్వరలో గుణపాఠం చెబుతామన్నారు. ఒకటిన్నర నెల క్రితం గ్రావెల్‌ను అక్రమంగా తరలిస్తున్న ప్రాంతాల్ని పరిశీలించి ఫోటోలతో సహా పత్రికలలో వార్తలు వస్తే అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. స్పందనలో అర్జీ ఇచ్చి చాలాకాలమైందని స్పందనే లేదన్నారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అక్రమ గ్రావెల్, అక్రమ వెంచర్లు, అక్రమ మట్టి తదితర వాటిల్లో కోట్లాది రూపాయలు గడించారన్నారు. ఆయనకు దమ్ము ధైర్యం వుంటే అక్రమ గ్రావెల్ దందాకు పాల్పడలేదని చెప్పాలన్నారు. ఇప్పటికైనా కావలి ప్రాంతంలో యుద్ధప్రాతిపదికన అక్రమ గ్రావెల్ తరలింపుకు అధికారులు అడ్డుకట్ట వేయకపోతే తీవ్ర స్థాయిలో ఉద్యమాలు తప్పవని మాలేపాటి హెచ్చరికలు చేశారు. మూడు గంటల పాటు బైఠాయింపు కార్యక్రమంలో సియం డౌన్‌డౌన్, ఎమ్మెల్యే డౌన్‌డౌన్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం దొంగల రాజ్యం, దోపిడీ రాజ్యం అంటూ నినాదాలు చేశారు. అధికారులపై విమర్శలు గుప్పించారు.ముడుపుల బాగోతాలు లెక్కలు తేల్చాలని డిమాండ్ చేశారు. గ్రావెల్ దొంగల్ని పట్టుకొని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. నాలుగు సంవత్సరాల నుంచి సాగుతున్న అక్రమ గ్రావెల్ తరలింపు వల్ల ప్రభుత్వ ఆదాయానికి కోట్లలో గండిపడిందన్నారు. ఈ కార్యక్రమాల్లో టిడిపి నేతలు గుత్తికొండ కిషోర్‌బాబు, జ్యోతిబాబురావు, బొట్లగుంట శ్రీహరినాయుడు, మొగిలి కల్లయ్య, అన్నపూర్ణ శ్రీను, ఆత్మకూరు నాగరాజు,షేక్ మస్తాన్, పోతుగంటి శ్రీకాంత్, దేవకుమార్ మాదిగ, మంచాల ప్రసాద్, టిడిపి నేతలు, మహిళా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్వరలో నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర



**ముత్తుకూరు,జూన్23,ప్రబాతవార్త** త్వరలో సర్వేపల్లి నియోజకవర్గంలో జరుగుతున్న టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా లోకేష్ యువగళం పాదయాత్రకు సంబంధించి శుక్రవారం మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రూట్‌మ్యాప్, పాదయాత్ర విడిది కేంద్రం స్థల పరిశీలన చేసి నాయకులతో చర్చించి పాదయాత్ర విజయవంతం చేయడంలో అందరూ కృషి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి బొమ్మి సురేంద్ర, తెలుగు రాష్ట్ర రైతు ప్రధాన కార్యదర్శి రావూరి రాధాకృష్ణమనాయుడు, ముత్తుకూరు, వెంకటాచలం, మండల పార్టీ అధ్యక్షులు పల్లంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, గుమ్మడి రాజాయాదవ్, సీనియర్ నాయకులు ఏకోలు కోదండయ్య, ముత్తుకూరు మండల యువత అధ్యక్షులు ఈపూరు మునిరెడ్డి, నియోజకవర్గ మత్యకార అధ్యక్షులు అక్కయ్యగారి ఏడుకొండలు, శ్రీనివాస్‌యాదవ్,సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్యామ్ ముఖర్జీ 70 వర్ధంతి



**బుచ్చి జూన్ 23 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 70 వవర్ధంతిని నిర్వహించారు. బిజెపి నగర అద్యక్షులు రామిశెట్టి మోహన్‌బాబు మాట్లాడుతు కేంద్ర మంత్రిగా నెహ్రూ మంత్రి వర్గంలో పనిచేశారని ఆయన తెలిపారు .కాశ్మీర్‌కు ప్రత్యేక జెండా,ప్రత్యేక ప్రధానమంత్రి పదవి,ప్రత్యేక చట్టాలు కల్పించిన విషయంపై నెహ్రూ విధానాలకు వ్యతిరేఖంగా మంత్రి పదవికి రాజీనామా చేసిన తొలి కేంద్ర మంత్రి శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని వారు తెలిపారు. కాశ్మీర్‌కి వెళ్లాంటే ఈసా కావాలని చట్టం తేగా దానిని దిక్కరించి కాశ్మీర్‌లో అడుడుపెట్టి షేక్ అబ్దుల్లా వారిని జైలు పాలు చేయడంతో ఆయన అక్కడే అనారోగ్యంతో మృతి చెందాడు.వారి బలిదానంతో కాశ్మీర్‌కి ప్రధానమంత్రి తీసి ముఖ్యమంత్రిని ఏర్పాటు చేసి,పార్లమెంట్ చట్టాలను కాశ్మీర్‌కు కూడా అమలు అయ్యేలే చేసి కాశ్మీర్ భారత్‌లో అంతర్గభాగమని తెలిపారని ఈ సందర్భంగా ఆయన ఘనతను కొనియాడారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కాసా శ్రీనివాసులు, మండల ప్రధానకార్యదర్శి గంగపట్నం శ్రీనివాస్‌తేజా, బిజెపి సీనియర్‌నాయకులు ముల్లంగి వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యాక్షులు సందలనాగేశ్వరరావు, మండల కార్యదర్శి గాదంశెట్టి సురేష్,బిజెవైఎం మండల అద్యక్షులు గోలి సురేంద్ర, స్దానికులు పాల్గోన్నారు.

## ఎన్ఆర్ఐ ఒట్టూరు సుచిత్ పుట్టిన రోజుకు అన్నదానం




**కావలి, జూన్ 23 ప్రభాతవార్త:** కావలి పట్టణానికి చెందిన ఒట్టూరు సుధాకర్, చిత్రకల్పన దంపతుల కుమారుడు అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న ఒట్టూరు సుచిత్ పుట్టిన రోజును పురస్కరించుకొని అన్నదానం చేశారు. కావలి పట్టణం వెంగళరావునగర్‌లోని సంయుక్త సేవా సంస్థ సంరక్షణలో వున్న పిల్లలకు రుచికరమైన భోజనాన్ని శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కావలి నివాసి విశ్రాంత ట్రెజరీ అధికారి, సాహితీవేత్త ఆత్మకూరి కల్లయ్య పాల్గొని మాట్లాడారు. తన మనవడు సుచిత్ పుట్టిన రోజును పేద పిల్లల మధ్య జరుపుకోవడం ఎంతో సంతోషంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త సేవా సంస్థ గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, ఉపాధ్యక్షులు గంధం ప్రసన్నాంజనేయులు, సంస్థ గౌరవ సభ్యులు యం.వి.యన్.ప్రసాదరావు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్రలు మాట్లాడారు. ఒట్టూరు సుధాకర్, వారి అన్నదమ్ములు ఎంతో కష్టపడి చదువుకొని ఉన్నత స్థితికి చేరుకున్నారన్నారు. అలాగే వారి పిల్లలు కూడా మంచి చదువులు చదివి అమెరికాలో సాఫ్ట్‌వేర్ రంగాలలో ఉద్యోగాలు చేయడం ఎంతైనా అభినందనీయమన్నారు. సుచిత్ పుట్టిన రోజును సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో జరుపుకోవడం గొప్ప విశేషమన్నారు. సుచిత్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుచిత్ తాతయ్య ఆత్మకూరి కల్లయ్యతో పాటు అమ్మమ్మ విజయలక్ష్మి, అమ్మ చిత్రకల్పనలు పాల్గొని పిల్లలకు భోజనం వడ్డించారు. జన్మదిన కేక్‌ను కట్ చేశారు.

## కార్యకర్త కుటుంబానికి 25వేల ఆర్ధిక సహాయం



**ఉలవపాడు,జూన్23,ప్రభాతవార్త:** ఉలవపాడు మండల టిడిపి నాయకులు మాజీ ఎంపీటీసీ రావినూతల కనకారావు ఇల్లు ఇటీవల షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా కాలిపోయింది.ఇంట్లో వస్తువులు,నగదు కాలి బూడిదయ్యాయి.ఈ విషయం తెలుసుకున్న కందుకూరు టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు కనకారావును పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఆ కుటుంబానికి 25వేల రూపాయల ఆర్ధిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు అంచుపోగు వాసు,ఎంపీటీసీ యలమందయ్య,కార్యదర్శి చింతల సింగయ్య,మండల యువత అధ్యక్షులు తొట్టెంపూడి మాల్యాద్రి,దార్ల మల్లికార్జున,గిరిబాబు,రావినూతల రమేష్,బీసీసెల్ అధ్యక్షులు ఒగుబోయిన యానాది,దాసరి సుబ్బారావు,వెలిచర్ల శ్రీను,శ్రీహరి,ప్రసాద్,మాధవ,బాబురావు,తిరుపతి,శ్రీనివాసులు,శివ,మోషే తదితరులు కనకారావును పరామర్శించారు.

## గొడుగులు, చీరలు, వస్తువులు పంపిణీ చేసిన వాసవీ క్లబ్ వనితలు




**కావలి, జూన్ 23 ప్రభాతవార్త:** కావలి వాసవీ క్లబ్ వనితా లెజండ్స్ అధ్యక్షురాలు అనుమాలశెట్టి కామాక్షి ఆధ్వర్యంలో శుక్రవారం వృద్ధ మహిళలకు చీరలు, బ్లైండ్ స్కూలుకు అవసరమైన ఫ్యాన్, ట్యూబ్‌లైట్స్, వస్తువులు, విద్యార్థులకు భోజనం, వీధి వ్యాపారులకు గొడుగులు పంపిణీ చేశారు. వాసవీ వనితా క్లబ్ రీజియన్ చైర్మన్ అవర్నెస్ విజిట్ సందర్భంగా ఈ సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు అధ్యక్షురాలు అనుమాలశెట్టి కామాక్షి తెలిపారు. నెల్లూరు గీతామయి వృద్దుల ఆశ్రమంలో వృద్ధ మహిళలకు చీరలు, రక్తదాన శిబిరం, మథర్‌థెరిస్సా బ్లైండ్ స్కూలులోని విద్యార్థులకు భోజనంతో పాటు స్నాక్స్ అందజేయడం జరిగిదన్నారు. పాఠశాలకు అవసరమైన ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు అందజేశామన్నారు. వీధి వ్యాపారులు ఎండా, వానలకు ఇబ్బందిపడకుండా గొడుగులు పంపిణీ చేసి భోజనం అందజేశామన్నారు. కావలి వాసవీ క్లబ్ వనితా లెజండ్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఇడపలపాటి వరప్రసాద్, మాకం సత్యనారాయణ, ఈ క్లబ్ కార్యదర్శి ఇన్నమూరి హేమలత, కావలి మాజీ మున్సిపల్ కౌన్సిలర్, ట్రెజరర్ అమరా విజయలక్ష్మి, ఉపాధ్యక్షురాలు బి.శ్రీలక్ష్మి, జాయింట్ కార్యదర్శి అమరా కామాక్షి, కమిటీ సభ్యులు నల్లూరు లక్ష్మి, ఎస్.సుమలత, వి.నివాస, యం.సుబ్బరత్నం, యం.రమణి, ఎస్.గీతాదేవి, యం.రజని, టి.సులోచన, సి.హెచ్.సుజాత,గీత, వై.మహలక్ష్మి, పి.సునీత, బి.సువర్ణ, పి.రాధారజని, యం.లలిత, అమరా కళ్యాణి, ఎస్.అనిత, ఇన్నమూరు వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## లెప్రసీ సర్వేపై పిహెచ్‌సి ఆరోగ్య సిబ్బందికి అవగాహన

**వేపినాపి(రాపూరు),జూన్23ప్రభాతవార్త:** లెప్రపి సర్వేపై శుక్రవారం రాపూరు మండలంలోని వేపినాపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందికి అవగాహనా సదరస్సును పిహెచ్‌షి వైద్యాధికారి డాక్టర్ సూర్యధర్మేంద్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వైద్య సిబ్బందికి లెప్రసీ కేస్‌నుఎవిదంగా కేసులు గుర్తించాలి అన్న విషయాలను వివరించారు. కేసును గుర్తించిన అనంతరం తీసుకోవాలసిన చర్యలను వారికి వివరించారు. ఈ నెల చివరి వారం నుండి వచ్చే నెల మూడవ వారం వరకు ఈ సర్వే నిర్వహించడం జరుగుతందని తెలిపారు.ప్రభుత్వం సూచించన అన్ని కార్యక్రమాలను ఆరోగ్య సిబ్బంది విజయవంతం చేయాలని కోరారు. జూలై నెల 1వ తేది నుండిప్రభుత్వం నూతనంగా ప్రారంభిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని కూడా చిత్తశుద్దితో పనిచేసే విజయవంతం చేయాలని వైద్యాధికారి కోరారు.ఈ సమావేవంలో పిహెచ్‌సి పరిధిలోని వైద్య,ఆరోగ్య సిబ్బంది మొత్తం పాల్గోన్నారు.

## కావలి మందాటి చెరువులో కేరళ వాసి అనుమానస్పద మృతి



కావలి, జూన్ 23 ప్రభాతవార్త కావలి పట్టణం మందాటి చెరువులో కేరళ ప్రాంతానికి చెందిన వ్యక్తి అనుమానస్పదస్థితిలో మృతి చెందడాన్ని శుక్రవారం గుర్తించారు. కావలి రూరల్ పోలీసులు మందాటి చెరువులో మృతి చెందిన మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టమ్ కోసం కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. పోలీసుల వివరాల మేరకు కేరళ రాష్ట్రం మలపురం జిల్లా టౌనూరు గ్రామానికి చెందిన ఆసిన్(25)గా గుర్తించారు. మందాటి చెరువు ఆనుకొని వున్న ఆంజనేయస్వామి గుడి పనులు చేస్తున్న సురేష్ అనే వ్యక్తి సెల్‌ఫోన్ తీసుకొని పోలీసుల వేధింపులు తాళలేక కేరళ నుంచి ఇక్కడికి వచ్చానని సెల్ఫీ వీడియో పంపినట్లు తెలిపారు. అయితే కేరళ రాష్ట్రం నుంచి కావలికి ఎందుకు వచ్చాడు అన్న వివరాలు సేకరించడంలో నిమగ్నమయ్యారు. మృతదేహం బాగా ఉబ్బిపోయి వుంది. ఒంటి మీద గాయాలు కూడా వున్నట్లు పోలీసులు తెలిపారు.

## పార్టీ అభివృద్ధికి పాటుపడి పనిచేసే వారిని గుర్తిస్తాం



**కావలి,జూన్ 23 ప్రభాతవార్త:** తెలుగు దేశం పార్టీ అభివృద్ధికి, అభ్యున్నతికి అహర్నిశలు కష్టపడి పనిచేసే వారిని గుర్తించి సముచిత స్థానాలు కట్టబెట్టడం జరుగుతుందని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం టిడిపి కావలి పట్టణ, రూరల్ మండల నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో మాలేపాటి మాట్లాడారు. ఈ నెల 27వ తేది కావలిలో జరగనున్న తెలుగుదేశం పార్టీ 'పల్లెనిద్ర' (బస్సు యాత్ర) కార్యక్రమ వివరాలను పార్టీ శ్రేణులకు వివరించారు. పార్టీ కోసం పనిచేసే వారికి తనవద్ద తగిన గుర్తింపు ఎల్లప్పుడు వుంటుందన్నారు. టిడిపి రాష్ట్ర పార్టీ కార్యాలయం నుంచి వచ్చే ఆదేశాల మేరకు నిర్వహించే పార్టీ కార్యక్రమాలలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కావలి నియోజకవర్గంలో అడుగుపెడుతున్న నారా లోకేష్ యువగళం పాదయాత్రకు అత్యధిక స్థాయిలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని మాలేపాటి కోరారు.

## అన్నవరంలో సంజీవనీ వైద్యసేవలు



**జలదంకి,జూన్23,ప్రభాతవార్త:** కాకర్ల చారిటబుల్‌ట్రస్ట్ ఆద్వర్యంలో పేదలకోసం ఏర్పాటుచేసిన సంజీవనీ ఆరోగ్యరదం సేవలు శుక్రవారం జలదంకి మండలంఅన్నవరంలో చేపట్టారు.స్తానిక బ్రహ్మంగారి దేవాలయం ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో పెద్దఎత్తున రోగులు పాల్గొన్నారు.పలు వ్యాదులకు సంబందించి 151మంది,కంటి పరీక్షలు 122మందికి చేశారు.వారందరికి ఉచిత మందులు అందజేశారు.ఈకార్యక్రమాన్ని ట్రస్ట్ చైర్మన్ కాకర్ల సురేష్ పర్యవేక్షించారు.వైద్యశిభిరానికి వచ్చిన వారందరిని ఆప్యాయంగ పలకరించారు.ఆరోగ్యంపట్ల అవగాహన కలిగివుండాలని సైసించారు.ప్రజాశ్రేయస్సుకోసం తెలుగుదేశంపార్టీ అదినేత నారా చంద్రబాబునాయుడు జన్మదినం రోజున ప్రారంబింపబడిన ఈసంజీవనీ రధం నిరంతరాయంగ నేటికి మన ఉదయగిరి నియోజకవర్గంలో 34వరోజు సేవలందిస్తుందని చెప్పారు.అనంతరం గ్రామంలో అనారోగ్యంతో బాదపడుతున్న పదిమందికి 10వేల వంతున ఆర్ధికసాయం కాకర్ల తనచేతలమీదుగ అందజేశారు.అలాగే రజకకాలనీలో పెండ్లికానుకకింద 10వేల ఆర్ధికసాయం చేశారు.ఈకార్యక్రమంలో మండల మాజీ ఉపాద్యక్షుడు,తల్లపనేని మధు,కొల్లా రాధాకృష్ణ,కొత్తపాళెంవెంకటరమణారెడ్డి,కంచి కృష్ణారెడ్డి, చెంచునాయుడు,అంబటి ప్రసాద్,గంటా ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

## లారీని కారుఢీ యువకుడు దుర్మరణం



**మనుబోలు,జూన్23,ప్రభాతవార్త:** తిరుమల వెళ్ళి మ్రొక్కు తీర్చుకొని తిరిగి స్వగ్రామమెళుతున్న భక్త బృందానికి శుక్రవారం తెల్లవారు జామున జరిగిన రోడ్‌ప్రమాదంవిషాదానికి గురిచేసింది.చెన్నై,కతకత్తా జాతీయ 16నంబర్ రహదారిపై శుక్రవారం తెల్లవారు జామున లారీ వెనుక కారుఢీకొంది.ఈప్రమాదంలో ఇంకొల్లు మండలం నాగండ్ల గ్రామం బాపట్ల జిల్లాకు చెందిన ప్రసన్నాంజనేయులు అనే యువకుడు(23) దుర్మరణం చెందాడు.ఈసంఘటనలో కయ్యాల పిచ్చయ్య, పవనకుమారి,సునీల్ కుమార్, ఇష్ణుకుమార్, కొప్పోలు కోటేశ్వరరావు,లక్ష్మి,సాయిమనోజ్ అనే బాలుడు,కొప్పోలు మేగవర్శిత్,గాలి రాజు,ఈ ప్రమాద ంలో తీవ్రంగ గాయపడ్డారు.మూడుగంటల సమయంలో జరిగిన రోడ్ ప్రమాదం వల్ల ఆప్రాంతంలో క్షతగాత్రుల ఆర్తనాదాలతో పలువురు సహాయక చర్యలకు పూనుకున్నారు.108అంబులెన్స్‌లో గాయపడ్డవారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఎస్.ఐ ముత్యాలరావు గాయపడ్డవారిని పరామర్శించి ధైర్యం చెప్పారు.రెండు కుటుంబాలకు చెందినవారి బందువులు మూడురోజులక్రితం తిరుమల వెళ్ళారు.తిరుమలలో తలనీలాలు సమర్పించి ఇక్కడ ప్రమాదానికి గురికావడం వారి స్వగ్రామంలో విషాయశాయలు అలుముకున్నాయి.ఎస్.ఐ ముత్యాలరాజు కేసు దర్యాప్తుచేస్తున్నారు.

## రెవెన్యూ గ్రామసభలను సద్వినియోగం చేసుకోండి



**వరికుంటపాడు,జూన్23,ప్రభాతవార్త:** భూసమస్యల పరిష్కారంకోసం నిర్వహిస్తున్న రెవెన్యూ గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ రమాదేవి అన్నారు.శుక్రవారం మండలంలోని గణేశ్వరాపురం గ్రామ పంచాయతీలో రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు.ఈసందర్బంగ ఆమె మాట్లాడుతు కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామసభలు నిర్వహిస్తున్నామని రైతులు తమ భూసమస్యలను అర్జీలరూపంలో అందజేస్తే పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. ఈకార్యక్రమంలో వి.ఆర్.ఒ నరసింహ, పంచాయతి కార్యదర్శి సమీర్‌కుమార్,స్తానికులు బాదం నారాయణరెడ్డి,పేరం సుధాకర్‌రెడ్డి, తదితరులుపాల్గొన్నారు.

## బైక్,బస్సుఢీ ఇద్దరు వ్యక్తులకు గాయాలు



**వరికుంటపాడు, జూన్ 23 ,ప్రభాతవార్త:** ఎదురెదురుగ వస్తున్న మోటార్‌బైక్,ఆర్టీసిబస్ ఢీకొనడంతో ఇద్దరికి గాయాలైన సంఘటన గువ్వాడి గ్రామ సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది.స్తానికుల వివరాలమేరకు ఉదయగిరి ఆర్.టి.సిడి పోకు చెందిన బస్సు విజయవాడనుంచి ఉదయగిరి వెళుతుండగ అదే సమయంలో గండిపాళెం రెసిడెన్సియల్ స్కూల్‌వద్ద పిల్లల్నిదించి బుచ్చిరెడ్డిపాళెం మండలం పంచేడుకు వెళుతున్న మోటార్‌బైక్ ప్రాదమికోన్నత పాఠశాల సమీపంలో మలుపువద్ద ప్రమాదవశాత్తు ఎదురెదురుగ ఢీకొన్నాయి.ఈఘటనలో బైక్‌పై ప్రయాణిస్తున్న కొండా సుదాకర్ కాలికి బలమైన గాయమవడంతోపాటు విరిగిపోయింది.అలాగేపత్రి ప్రణయ్‌కుమార్‌కు స్వల్ప గాయాలైనాయి.ఇద్దరిని 108వాహనంలో చికిత్సనిమిత్తం వింజమూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.సంఘటనా స్తలాన్ని పరిశీలించిన పోలీసులు కేసునమోదుచేసి ధర్యాప్తుచేస్తున్నారు.

## జడ్పీలో సమీత్వ సమావేశం



**నెల్లూరు అర్బన్,జూన్23,ప్రభాతవార్త** శుక్రవారం నూతన జడ్పి కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమిత్వ సమావేశం జరిగింది. ఈ సమావే శంలో సమిత్వ కమిషనర్ సిరి పాల్గొన్నారు.ఈ సమావేశానికి జిల్లాలోని ఎంపీడీవోలు తప్పని సరిగా ,అధికారుల్ని ఆదేశించారు .సమీత్వ కార్యక్రమాలకు సంబంధించి ప్రతి రోజూ జాయింట్ కలెక్టర్,అర్డిఓలతో చర్చించాలని సూచించారు.రెవెన్యూ రీసర్వే తదితర అంశాలపై సమీత్వ కమిషనర్,జిల్లా అధికారులను ఈ కార్యక్రమంపై చర్చించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కూర్మనాధ్,సీఈవో చిరంజీవి,డిపిఓ సుస్మితరెడ్డి ,ఎంపీడీవోలు,రీసర్వే డిప్యూటీలు పంచాయతీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

## వాహన దారులు ఖచ్చితంగా రవాణా శాఖ నిబంధనలు పాటించాలి



**రాపూరు,జూన్23ప్రభాతవార్త:** వాహనదారులు ఖచ్చితంగా రవాణా శాఖ నిబందనలు పాటించాలని ఏన్‌ఫోర్స్‌మెంట్ సహాయ రవాణా శాఖాధికారి యం.స్వప్నిల్ రెడ్డి కోరారు. శుక్రవారం ఆయన రాపూరులో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు వాహనాల పత్రాలను పరిశీలించారు. సరైన పత్రాలు లేని పలు వాహనాలకు ఆపరాధ రుసుమును విధించారు. ప్రతి ఒక్క వాహనదారు వారి వాహనాలకు సంబందించిన పత్రాలు ఎప్పుడూ సక్రమంగా వుండేలా చూసుకోవాలని, వాహనానికి భీమా, డ్రైవర్‌కు లైసెన్స్,పోల్యూషన్ సర్టిఫికేట్,ఫిట్‌నెస్ సర్టిపికేట్‌లు ఎప్పుడు సక్రమంగా వుండలన్నారు. అనంతరం ఆయన ఇటీవల ప్రమాదానికి గురైన పలు వాహనాలను పోలీస్ స్టేషన్‌లో పరిశీలించారు.

## జగనన్న సురక్ష ద్వారా ఉచితంగా ధృవీకరణ పత్రాలు



**రాపూరు,జూన్23ప్రభాతవార్త:** జగనన్న సురక్ష పథకం ద్వారా ఉచితంగా ప్రజలకు అవసరమైన ధృవీకరణ పత్రాలను ఆందజేయనున్నట్లు రాపూరుయంపీపీ కుమ్మరిగుంట ప్రసన్న తెలిపారు. శుక్రవారం తాడేపల్లిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి లాంఛనంగా ప్రారంబించిన జగనన్న సురక్ష కార్యక్రమం విడియో కాన్ఫరెన్స్‌లో ఆమె మండలస్థాయి అధికారులతో కలసి పాల్గోన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ పథకం అమలు పరిచేందుకు శనివారం నుండి ప్రతి గడపకు వాలంటీర్లు వెల్లడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన ఏ ఒక్కరు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధీ అందకుండా వుండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వాలంటీర్లు వారి పరిధిలోని గృహాలను సందర్శించి వారికి అవసరమయ్యే కీలక ధృవీకరణ పత్రాలను ఆందజేయడం జరగుతుందని తెలిపారు.మండలంలోని వాలంటీరుల్లు, పంచాయితీ కార్యదర్శులు,సచివాలయం సిబ్బంది ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## విద్యార్ధులకు అర్ధమయ్యే రీతిలో భోదించండి

**రాపూరు,జూన్23ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్ధులకు అర్ధమయ్యే రీతిలో భోదించాలని రాపూరు యంఇఓ జి. శ్రీనివాసులు కౌన్సిలింగ్ ద్వారా రాపూరు మండలానికి నియామకమైన 1998,2008 డిఏస్సీ క్యాలిఫైడ్ ఎం.టీ.ఎస్ కాంట్రాక్టు ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలో కౌన్సిలింగ్ ద్వారా శుక్రవారం భాద్యతలు స్వీకరించిన కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు యంఇఓను కలిశారు. ఈ సందర్బంగా ఆయన వారితో మాట్లాడుతూ విద్యార్ధులకు అర్ధమయ్యే రీతిలో శులభతరంగా బోదన చేసి విద్యార్ధులను తీర్చిదిద్దాలనికోరారు.ఈ నియామకంలో మండలంలోని గుండవోలు, గరిమనపెంట, నాగావారిపల్లి, సెల్లటూరు, నాయినపల్లి, పోకూరుపల్లి, గోగునరసాయపాళెం,రావిగుంటపల్లి,పంగిలి మిడిల్, బోజ్జనపల్లి, మసీదుపేట, బండేపల్లి మెయిన్,సిద్దవరం మెయిన్,అక్కమాంబాపురం,లో ఉపాధ్యాయులు భాద్యతలు స్వీకరించారు.

## చిన్నారులకు వైద్యపరీక్షలు



**వరికుంటపాడు,జూన్23,ప్రభాతవార్త:** సున్నానుండి 5సందత్సరాల లోపు వయస్సుగల ఎదుగుదల లేని పిల్లలకు మాజీ డి.ఎం.అండ్ హెచ్.ఒ చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ మాసిలామణి ఆద్వర్యంలో వైద్యపరీక్షలు నిర్వహించారు.వైద్యశాఖ,ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్టు ఆద్వర్యంలో మండలంలో వయసుకుదగ్గ ఎదుగుదల లేని114మంది పిల్లలను గుర్తించి వారికి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీచేశారు.ఈకార్యక్రమంలో స్తానిక వైద్యాదికారిణి కరిష్మా,ఉదయగిరి సి.డి.పి.ఒ లావణ్య,సిహెచ్.ఒ రాజశేఖరరాజు,పి.హెచ్.ఎన్ సుసీలమ్మ,సిబ్బంది శ్రీనివాసులు,లింగరాజు.స్టాఫ్ నర్సు రోజారమణి తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం



**గుడ్లూరు,జూన్23,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించడం,ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు చేపట్టిన ఇంటింటికి ఇంటూరి కార్యక్రమం 8వ రోజు గుడ్లూరు ఎస్సీ కాలనీలో కొనసాగింది.టిడిపి అధికారంలోకి రాగానే చంద్రబాబునాయుడు చెప్పినట్లు పథకాలు అమలు చేస్తారని చెప్పారు.మహాశక్తి పథకం కింద 18సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు 1500రూ చొప్పున ఖాతాల్లో జమచేస్తారన్నారు.తల్లికి వందనం పథకం ద్వారాఇంట్లో చదివే పిల్లలందరికీ ఒక్కొక్కరికి 15వేలు ఇస్తారన్నారు.ఏడాదిగి 3గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇవ్వడంతోపాటు మహిళలందరికీ బస్సు ప్రయాణం ఉచితంగాకల్పిస్తామని తెలిపారు.అన్నదాతలను ఆదుకునేందుకు రైతులకు ఏడాదికి 20వేల ఇస్తారని నాగేశ్వరరావు తెలిపారు.ఐదేళ్లలో యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పించడం తోపాటు నిరుద్యోగులకు 3వేల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తారని అన్నారు.వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్దే జరగలేదని,తెలుగుదేశం ప్రభుత్వ పరిపాలనే బాగుందని చెప్పారు.మళ్లీ చంద్రబాబునాయుడే ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నామని కాలనీ వాసులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనిగర్ల నాగరాజు,పువ్వాడి శ్రీనివాసులు, బాబురావు,యేసు,సింగయ్య,పర్రె మస్తాన్,శివ,బెల్లం వెంకయ్య,వేణు,జొన్నలగడ్డ రమణమ్మ, రాఘవులు, సుందరరావు,మహేష్,శ్రీనివాసరాజు,కృష్ణ, నరసింగరావు,దామా వెంకటేశ్వర్లు,చుండూరి శ్రీకాంత్, ధనుష్, అయ్యప్ప,మేకపోతుల మాలకొండయ్య,పలువురునాయకులు పాల్గొన్నారు.

## రెండో పంట ఎండకుండా సాగునీరందించండి



**బిట్రగుంట, జూన్ 23 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గంలో బోగోలు, దగదర్తి మండలాల రైతులు రెండో పంట కింద వరి, పత్తి, వేరుశనగ సాగు చేసి వున్నారని సకాలంలో వర్షాలు కురవకపోయే సరికి ఎండిపోయే స్థితిలో వున్నందున సాగునీరు అందించి ఆదుకోవాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సోమశిల ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మండలంలోని సుందరగిరివారికండ్రిక వద్ద రైతుల కోరిక మేరకు సోమశిల ఇంజనీరింగ్ ఉన్నతాధికారులతో కలిసి సాగునీటి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో సంగం కాలువ నుండి కావలి కాలువకు రోజుకు 550 క్యూసెక్కులు సాగునీరు వదలాలని అదే విధంగా ఎస్వీపియం ఛానల్‌కు 130 క్యూసెక్కులు వచ్చేలా చూడాలని సూచించారు. ప్రతి రోజు సాగునీటిని పర్యవేక్షిస్తే తప్ప చిట్టచివరి ఆయకట్టుకు సాగునీరు అందుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. రైతుల సాధకబాధలు తెలుసుకొని స్వయంగా ఇంజనీరింగ్ అధికారులను కాలువపైకి తీసుకెళ్లి పరిశీలించినందుకు ఎమ్మెల్యేకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షులు మద్దిబోయిన వీరరఘు, దగదర్తి ఎంపిపి తాళ్ళూరు ప్రసాద్‌నాయుడు, నాగులవరం సొసైటీ అధ్యక్షులు సుంకే మాల్యాద్రినాయుడు, దగదర్తి, బోగోలు మండలాలకు చెందిన రైతులు, సోమశిల అధికారులు పాల్గొన్నారు.

## సిబ్బంది లేక వెలవెల బోతున్న సంగం తహసిల్దారు కార్యలయం




**సంగం జూన్ 23 ప్రభాతవార్త** సంగం తహసిల్దారు కార్యాలయం దయనీయమైన స్థితిలో ఉంది....... కార్యాలయంలో సిబ్బంది లేక వెలవెల బోతుంది.సంగం తహసిల్దారు కార్యాలయం వెలిసిపోయిన గోడలు,దెబ్బతిన్న కుర్చీలు అత్యంత దయనీయంగా ఉంది.సంగం తహసిల్దారు కార్యాలయానికి గత కొంత కాలంగా తహసిల్దారు లేరు. ఇన్‌చార్జిగా ఉన్న డిప్యూటి తహసిల్దారు కోవూరుకి బదలీ అయ్యారు.ప్రస్తుతం సంగం తహసిల్దారు కార్యాలయంలో తహసిల్దారు లేరు.డిప్యూటి తహసిల్దారు ప్రవీణ్‌కుమార్ ఇన్‌చార్జిగా వ్యవహారిస్తున్నారు. సీనియర్ అసిస్టెంట్ లేరు..... జూనియర్ అసిస్టెంట్ లేరు.... అటెండర్‌లేరు.... మండల సర్వేయర్ లేరు..... ఎలక్షన్ ఆపరేటర్ లేరు మరి తహసిల్దారు కార్యాలయంలో ప్రజలకు పనులు ఏలా జరగాలి?ప్రస్తుతం డిటి,ఆర్ఐ, రిసర్వే డిటి ముగ్గురు అన్ని పనులు చేసుకుంటు వెళుతున్నారు. ప్రజలు కూడా వారి పరిస్థితి చూసి ఏమి అనలేక మౌనంగా వెళ్లి పోతున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి సంగం తహసిల్దారు గురించి పట్టించికొని కార్యాలయానికి రంగులు వేయించి,పూర్తి స్థాయిలో సిబ్బందిని వేయాలని మండలంలోని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## 35 లక్షలతో తెల్లగుంటకు తాగునీరు



**బిట్రగుంట, జూన్ 23 ప్రభాతవార్త** బోగోలు మండలం ఉమామహేశ్వరపురం పంచాయతీలోని తెల్లగుంట గ్రామానికి 35 లక్షల రూపాయలతో తాగునీటి శాశ్వత పరిష్కారానికి సంబంధించిన పైపులైన్ల నిర్మాణానికి కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి ఎండాకాలం, వర్షాకాలంలో కూడా తెల్లగుంట గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా వుండేదని ఎప్పుడు చూసినా మహిళలు ట్యాంకుల వద్ద బిందెలు పట్టుకొని అవస్థలుపడ్డారని దాని కోసం శాశ్వితంగా తాగునీటి ఎద్దడిని పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఇందుకోసం జల జీవన్ మిషన్ కింద 32 లక్షలు, ఎమ్మెల్యే కోటా క్రింద 3 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించామన్నారు. ఈ గ్రామంలో మరో 15 రోజుల్లో పైపులైన్ పనులు పూర్తయి పుష్కలంగా తాగునీరు అందుతుందన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా తాగునీరుని పొందేందుకు కొళాయిలు బిగించుకోవడం ఎంతైనా అభినందనీయమన్నారు. గడిచిన టిడిపి ప్రభుత్వ హయాంలో కేవలం వాగ్దానాలతో కాలంవెళ్లబుచ్చిందని అభివృద్ధి చేసిన దాఖలాలు ఎక్కడా లేవన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మ్యానిఫెస్టోలో పేర్కొన్న అంశాలన్ని 98 శాతంపైగా అమలుపర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. దేశంలోనే అన్ని రంగాల్లో సుపరిపాలనలో రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపారన్నారు.ఎన్నికలు సమీపిస్తుండటంతో టిడిపి, జనసేన మైండ్ గేమ్ ఆడుతూ ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. మాటమార్చిన బిజెపి నేతల విజ్ఞతకే వదిలేస్తున్నా...కావలిలో తన ఇంటి స్థలంపై రాద్ధాంతం చేసిన బిజెపి నేతలు తాను చేసిన సవాల్‌కి కట్టుబడి వుండకుండా మాటమార్చి తాను ఇంటి కోసం నిర్మించిన ప్రహరీ గోడ ప్రభుత్వ స్థలమని విమర్శిస్తున్నారని ఆరోపించారు. తాను రాజకీయాల్లోకి రాకముందే 2004 సంవత్సరంలో ఇంటి స్థలం కొనుగోలు చేశానని వారు అడిగితే పక్కా డాక్యుమెంట్లు చూపిస్తానని దానిపై విచారణ చేసుకోవచ్చునన్నారు. తాను చేసిన సవాల్‌కు వారు కట్టుబడి వుండాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, వైసిపి నేతలు మేకల శ్రీనివాసులు, సమీవుల్లా, తూపిరి పెంచలయ్య, రమణయ్యనాయుడు,ఉమామహేశ్వరపురం సర్పంచ్ సావిత్రి,ఎంపిడివో సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతల పట్ల భక్తిశ్రద్ధలతో మెలగాలి



**బిట్రగుంట, జూన్ 23 ప్రభాతవార్త** గ్రామ దేవతల పట్ల ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో మెలిగితే గ్రామమంతా సుభిక్షంగా వుంటుందని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బోగోలు మండలంలోని ఉమామహేశ్వరపురం గ్రామంలో గ్రామదేవత అంకమ్మ గుడిలో శుక్రవారం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గమంతా సుభిక్షంగా వుండాలని తాను ప్రార్ధించినట్లు తెలిపారు. ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. ఆయన వెంట పలువురు వైసిపి నేతలు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలి

**కందుకూరు,జూన్23,ప్రభాతవార్త** కందుకూరు డివిజన్లో ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు నర్సరీ నుంచి 10వ తరగతి వరకు ఏ పాఠశాలకైనా ప్రభుత్వ అనుమతికాలం ముగిసినట్లయితే వెంటనే రెన్యూవల్ కొరకు అనుమతి,గుర్తింపు ప్రతిపాదనలు పంపించుకోవాలని కందుకూరు ఉప విద్యాశాఖాధికారి ఏ.శ్రీనివాసరావు సూచించారు.జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక డిప్యూటీ ఈఓ కార్యలయంలో 5మండలాల ఎంఈఓలతో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా అనుమతి,గుర్తింపు కావలసిన వారు కూడా జిల్లా విద్యాశాఖకు ప్రతిపాదనలు వెంటనే పంపించుకోవాలన్నారు.ప్రతి పాఠశాలకు నర్సరీ నుంచి 10వ తరగతివరకు ప్రభుత్వ అనుమతి,గుర్తింపు తప్పనిసరని తెలిపారు.అనుమతి,గుర్తింపు లేకుండా ఏ పాఠశాల కూడా నడపకూడదన్నారు.ముఖ్యంగా ప్రభుత్వం కేటాయించిన ఫీజులు మాత్రమే విద్యార్థుల నుండి వసూలు చేయాలని,పాఠశాల ఆవరణలో ఫీజుల వివరాలు ప్లెక్సీ ద్వారా డిస్ప్లే చేయాలని 5మండలాల విద్యాశాఖాధికారులకు తెలిపారు.

## బిజెపి కార్యాలయంలో బలిదాన్ దివాస్



**వింజమూరు,జూన్23ప్రభాతవార్త:** స్వతంత్ర భారత రాజనీతిజ్ఞుల్లో అగ్రగణ్యుడు , గొప్ప విద్యావేత్త, మహోన్నత దేశభక్తుడు డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ కార్యక్రమాన్ని బిజెపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఒకే ప్రధాని, ఒకే జెండా, ఒకే చట్టం అనే నినాదంతో జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామ్‌ప్రసాద్‌ముఖర్జీ దేశంకోసం ప్రాణాలను అర్పించారన్నారు. శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ ప్రముఖ జాతీయవాదనేతల్లో ముఖ్యుడన్నారు. 1951 లో భారతీయ జనసంఘ్ పార్టీ స్థాపించి ఆధునిక హిందుత్వ , హిందూ జాతీయ వాదాన్ని ప్రగాఢంగా విశ్వసించారన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సభ్యుడైన ముఖర్జీ తొలి హిందూ వాద రాజకీయ పార్టీని స్థాపించిన నేతగా స్థానం పొందాడన్నారు. ఉన్నతవిద్యనభ్యసించి స్వతంత్ర్యానికి పూర్వం జవహర్‌లాల్ నెహ్రూ నేతృత్వంలో మంత్రిగా పనిచేసి ఢిల్లీ ఒప్పందానికి వ్యతిరేకంగా కాంగ్రెస్‌నుండి వైతొలగి జనసంఘ్‌పార్టీని స్థాపించి మరణించేంతవరకు కొనసాగాడన్నారు. భారతమాత ముద్దుబిడ్డగా శ్యామ్‌ప్రసాద్‌ముఖర్జీ జమ్ము-కాశ్మీర్‌ను భారతదేశంలో అంతర్భాగంగా చేయాలని, దేశాన్ని ఒక బలమైన ఐక్యదేశంగా చూడాలన్న ఉద్దేశంతో ఆర్టికల్ 370ని బిజెపి తొలగించి సహకరించిందన్నారు. ఆయన చేసిన త్యాగం వృథాకాదని, భరతమాత నిజమైన బిడ్డగా, దేశభక్తుడిగా నిలిచిపోతాడన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు దేగా మధు, నియోజకవర్గ బిజెపి ఇన్‌చార్జ్ కదిరి రంగారావ్, మెంటారమేష్, సత్యం, సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్‌కు పిచ్చి ముదిరింది



**కోవూరు, జూన్ 23 ప్రభాతవార్త** :జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు పిచ్చి బాగా ముదిరిందని , ఆయనను వెంటనే మెంటల్ ఆస్పత్రిలో చేర్పించి వైద్యం చేయించాలని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి హితవు చెప్పారు. కోవూరు నియోజకవర్గ పరిధిలోని విడవలూరు మండలంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ అసలు జనసేనకు పార్టీ గుర్తింపు ఉందా.. పార్టీ గుర్తు ఉందా అని ప్రశ్నించారు. సంస్కార హీనుడైన పవన్‌కళ్యాణ్ బహిరంగ సభలో బట్టలు ఊడదీసి కొడతాం.. చీరేస్తాం, ఆరేస్తాం అనడం ఎంతవరకు సబబన్నారు. ఇప్పటికే గతంలో జరిగిన ఎన్నికల్లో రెండు చోట్ల పోటీ చేసిన పవన్ కళ్యాణ్‌ను ఆ ప్రాంత ప్రజలు బట్టలు ఊడదీసి తమిరివేసిన సంగతి మర్చిపోతే ఎలా అన్నారు. సంస్కార హీనంగా మాట్లాడకుండా బుద్ధిగా మలుచుకోవాలని హితవు చెప్పారు. కేవలం చంద్రబాబు ఇచ్చిన సూట్‌కేసులకు ఆశపడి, ఆయన రాసిచ్చిన స్క్రిప్టునే వారాహి బహిరంగ సభలను పవన్‌కళ్యాణ్ చదువుతున్నాడన్నారు. మంచి కుటుంబంలో పుట్టావు.. వెంకటరావు, చిరంజీవిల పరువు తీయడం నీకు సమంజసమేనా అని ప్రశ్నించారు. అసలు నీకు స్థిరత్వం ఉందా అని ప్రశ్నించారు. నీకు ధైర్యం ఉంటే కోవూరుకు వచ్చి నన్ను చెప్పుతో కొడతావా.. నేను సిద్ధంగా ఉన్నానని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా పద్ధతి ప్రకారం మాట్లాడితే మంచిగా ఉంటుంది తప్ప నీ ఇష్టానుసారంగా మాట్లాడితే రానున్న ఎన్నికల్లో ప్రజలే నీకు గట్టిగా బుద్ధి చెబుతారన్నారు. గత ప్రభుత్వంలో కాపు నాయకుడు ముద్రగడ కుటుంబాన్ని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలీసుల చేత కొట్టించి నానా ఇబ్బందులు చేస్తే అప్పుడు నువ్వు ఎక్కడ దాక్కున్నావు.. కనీసం ఆయనను పరామర్శించావా అని పేర్కొన్నారు. తమ పార్టీ నాయకులు వెళ్లి అప్పట్లో ఆయనను పరామర్శించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాపు సామాజిక వర్గం అంతా నీ వెనుకే ఉందని భ్రమపడవద్దని హితవు చెప్పారు. పిల్ల గ్యాంగ్‌లతో వద్దు దమ్ముంటే నువ్వే రా తేల్చుకుందాం.. ఈ నాలుగు సంవత్సరాల పరిపాలనలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించామని, జగన్‌మోహన్‌రెడ్డి ఈ రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రి అని ఇప్పటికే ప్రజలు విశ్వసించారని, ఇప్పటికైనా ప్రభుత్వంపైనా, ముఖ్యమంత్రిపైనా అవాకులు, చవాకులు పేలడం మానుకోవాలని ఈ సందర్భంగా హితవు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ పి. అచ్యుత్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు లక్ష్మయ్య, ఎంపీపీ భవాని, నవీన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## రూరల్లో అభివృద్దే ప్రతిపక్షాలకు సమాధానం



**నెల్లూరు సిటీ,జూన్23,ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధే ప్రతిపక్షాలను సమాధానమని నెల్లూరు ఎంపీ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. 26వ డివిజన్లో రోడ్లు,డ్రైన్లు, నిర్మాణ పనులకు ఆయన శుక్రవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రమౌళినగర్‌లో డ్రైన్లకు 20లక్షల రూపాయలు మంజూరు చేశామని,మొత్తం 26వ డివిజన్లో కోటి 20లక్షలు మంజూరు చేశామని తెలిపారు.మరిన్ని నిధులు తెచ్చి డివిజన్‌ను మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.సీఎం జగన్మోహన్‌రెడ్డి రూరల్ నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల కోసం 5కోట్ల రూపాయలు విడుదల చేశామని సంతోషం వ్యక్తం చేశారు.సంక్షేమం,అభివృద్ధితో ముందుకు వెళ్తుంటే టిడిపి అభివృద్ధి లేదని అసత్య ప్రచారం చేస్తుందని విమర్శించారు.నెల్లూరు రూరల్ పరిధిలో లేఅవుట్లు వేసేవారు ఇకపై రోడ్లు,డ్రైన్లు నిర్మిస్తేనే అనుమతి ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విజయడైరీ చైర్మన్ రంగారెడ్డి,కార్పొరేటర్లు మూలే విజయభాస్కర్‌రెడ్డి,దుద్దుగుంట శ్రీనివాసులురెడ్డి,సత్తార్,వైసీపీ నేతలు పాశం శ్రీనివాసులు,ఏసునాయుడు,సుధీ ర్‌రెడ్డి,మేఘనాథ్‌సింగ్, మొయిళ్ళ సురేష్‌రెడ్డి,జడ్పిటిసి మల్లు సుధాకర్‌రెడ్డి,వైసీపీ మహిళా అధ్యక్షురాలు,కార్పొరేటర్ గౌరి,కార్యకర్తలు,అభిమానులు,స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దేశం కోసం పోరాడిన మహనీయుడు శ్యాంప్రసాద్ ముఖర్జి




**నెల్లూరు జూన్ 23, ప్రభాతవార్త-వైద్యం** అఖండ భారతదేశం కోసం పోరాడిన మహనీయుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జి అని భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు సన్నపురెడ్డి.సురేష్‌రెడ్డి కొనియాడారు. శుక్రవారం నగరంలోని రామ్మూర్తినగర్‌లో ఉన్న బీజేపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, పూలు చల్లి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సురేష్‌రెడ్డి మాట్లాడుతూ దేశభక్తికి నిలువెత్తు నిదర్శనం శ్యాంప్రసాద్ ముఖర్జి అన్నారు. గొప్పజాతీయ వాది, జనసంఘ్ వ్యవస్థాపకులన్నారు. ఈ కార్యక్రమంలో మిడతల.రమేష్, మండ్ల.ఈశ్వరయ్య, దాసరి.రాజేంద్ర, కందికట్ల.రాజేశ్వరమ్మ, కాయల.మధు, దాసరి.ప్రసాద్, కుడుముల.గిరికుమార్‌గౌడ్, చిలకా.ప్రవీణ్‌కుమార్, నరాల.సుబ్బారెడ్డి, పండరికుమారి.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై, కానిస్టేబుల్‌పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి



**నెల్లూరు జూన్ 23, ప్రభాతవార్త-వైద్యం** ప్రేమికుల వ్యవహారంలో ఆకాష్ అనే యువకుడ్ని స్టేషన్‌కి పిలిపించి మూడు రోజులు తీవ్రంగా కొట్టి ఇబ్బందులకు గురిచేసి ఆత్మహత్యకు పాల్పడేలా చేసిన ఎస్సై, కానిస్టేబుల్‌లపై తక్షణమే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వారిని కఠినంగా శిక్షించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మాతంగి.కృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాతంగి మాట్లాడుతూ నెల్లూరు జిల్లా సైదాపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో అక్కమాంబాపురం దళిత మాదిగ కులానికి చెందిన ఆకాష్ అనుమానంతో మృతి చెందడం బాధాకరమన్నారు. ప్రేమ వ్యవహారంలో పోలీసులు స్టేషన్‌కి పిలిపించి కొట్టడంతో, ఆ అవమానంతో మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. మృతుడు పట్ల పోలీసులు చెపుతున్న మాటలకు, ఆకాష్ కుటుంబసభ్యుల చెపుతున్న మాటలకు ఎక్కడ పొంతన లేదని, ఈ విషయంలో జిల్లా మేజిస్ట్రేట్, కలెక్టర్, ఎస్పీ సమగ్రమైన విచారణ జరిపి ఆకాష్ మృతికి కారణమైన పోలీసులు అధికారులపై చర్యలు చేపట్టాలన్నారు. అలాగే ఆకాష్ కుటుంబానికి ప్రభుత్వం తరపున రూ.50లక్షలు ఎక్స్‌గ్రేషియా, 5ఎకరాల భూమే కాకుండా, ఆ కుటుంబంలో ఒక వ్యక్తి ప్రభుత్వ ఉద్యోగం అందించాలని కృష్ణ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో టీడీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఎంత దారుణం నలుగురు ఆడబిడ్డలున్న ఇంటి బాత్‌రూమ్ ద్వంసం చేస్తారా...



**జలదంకి,జూన్23,ప్రభాతవార్త:** నలుగురు ఆడపిల్లలున్న ఇల్లు, దళితకుటుంబం, కాళ్ళా ఏళ్ళా పడిఏడ్చినా కనీస మానవత్వం లేకుండ వారి బాత్‌రూమ్ ద్వంసం చేస్తారా,ఇపుడు ఆబిడ్డలు ఎటువెళ్ళాలి,పైగా ప్రభుత్వం కట్టించి ఇచ్చిన మరుగుదొడ్డి ఎందుకు ఆకర్కషం,ఒక తహసిల్‌దార్‌గ మీరు ఆపనిచేసివుండాల్సింది ఇది మండల మాజిస్ట్రేట్ చేయవలసిన పనికాదు.జాతీయ ఎస్.సి.ఎస్.టి కమీషన్‌కు ఫిర్యాదుచేస్తాం మీసంగతి చూస్తామని ఉదయగిరి మాజీ ఎం.ఎల్.ఎ బొల్లినేని రామారావు తహసిల్‌దార్‌ను హెచ్చరించారు.ఇటీవల జలదంకి మండలం చామదల కోనేరు ఆక్రమణలను అదికారులు తొలగించారు.సర్వేనంబర్14.2లో విద్యాసంస్థల స్థలం దళితులు ఆక్రమించారన్న నెపంతో అరుందతీయ వాడకు చెందిన పండిటి చిన్నమ్మ అనే ముదుసలి పూరిగుడెసె,ఆమె కుమారుడి బాత్‌రూమ్‌గడ్డివాములను తొలగించే ప్రక్రియ చేపట్టారు.ఆసందర్బంలో బాదితుల మొర ఆలకించక నిర్లాక్ష్యంగ తొలగింపు చర్యలు చేపట్టారు. తెలుగుదేశంపార్టీ సానుబూతిపరులన్న ఆక్రోసంతో గ్రామ వై.సి.పి నేత వంటేరు లక్ష్మీనరసారెడ్డి ప్రోద్బలంతో ఇంతపని చేశారని బాదితులు,టి.డి.పి వారి ఆరోపణ.ఈపేపద్యంలో బొల్లినేని శుక్రవారం చామాదలకు విచ్చేసి ఆక్రమణల తొలగింపు వంటివి పరిశీలించారు.వివరాలను అడిగితెలుసుకున్నారు.దళితుల ఆక్రందనకు చలించిపోయిన ఆయన వెంటనే తహసిల్‌దార్ పద్మావతితో ఫోన్‌లో మాట్లాడారు.ఇంత హడావుడిగ యుద్ధప్రాతిపదికన తొలగించారు.దానికి రీజన్‌వుండదా,వారి స్తితిగతులు పరిగణలోకి తీసుకోరా ప్రభుత్వం కట్టించిన బాత్‌రూమ్ తొలగించారు నేను జాతాయ ఎస్.సి, ఎస్.సి కమీషన్‌కు ఫిర్యాదుచేసి మీవుద్యోగాలు ఊడగొట్టిస్తానని ఘాటుగా అన్నారు.వెంటనే ప్రత్యామ్నాయ చర్యలుచేపట్టండి లేదంటే చాలా సీరియస్‌గ తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లా ఎస్.సి సెల్ అధ్యక్షుడు కాకి ప్రసాద్ మాట్లాడుతు దళితుల ఆస్తులను ద్వంసం చేయించిన లక్ష్మీనరసారెడ్డి పేదల కంటక దుర్మార్గుడు,రెండు,మూడు రోజులలో ఏవైతే ద్వంసం చేయించావో వాటిస్తానే పునర్‌నిర్మాణం చేయించాలి లేదంటే నీసంగతి తేలుస్తాం కాస్కో అంటు వార్నింగ్ ఇచ్చారు.దళితుల జోలికొస్తే ఎంజరుగుతుందో ఉదయగిరి నారాయణ,కరుణాకర్‌ల ఉదాహరణలుచూశారుగ అంతకుమించి అనుభవిస్తావని అన్నారు.ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి,జిల్లా మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డిలు తాము దళితుల ఉద్దారకులమని గొప్పగాప్రకటిస్తారు.కాని వాస్తవానికొచ్చేసరికి వేదింపులే ఎజండగా వుంటాయని మండిపడ్డారు.దీనికి భాద్యులైన వారందరు ఊసలు లెక్కపెట్టాల్సివస్తుందని హెచ్చరించారు. మండల టి.డి.పి మాజీ అధ్యక్షుడు పూనూరు భాస్కర్‌రెడ్డి,సీనియర్‌నేత వంటేరు జయచంద్రారెడ్డి నేతలు కంచర్ల వినోద్,పచ్చా పెంచల్‌నాయుడు,కరియావుల అప్పలయ్యనాయుడు, స్తానిక నేతలు మునగాల వెంకటేశ్వరరెడ్డి,యువనేత తిరుమలరెడ్డి,కృష్ణారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## వెంకటగిరి అభివృద్ధిని అడ్డుకుటుంది వాళ్లే



**నెల్లూరు సిటీ, జూన్23, ప్రభాతవార్త** వైసీపీ ఎమ్మెల్యేగా కొనసాగుతూ టిడిపి కోసం పనిచేసి వెంకటగిరి అభివృద్ధిని అడ్డుకున్నారని ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి,మాజీ ఎమ్మెల్యే రామకృష్ణలపై వెంకటగిరి ని యోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి నెదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు.నెల్లూరు,పొదలకూరు రోడ్డులోని నెదురుమల్లి గెస్ట్ హౌస్‌లో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను త్వరితగతిన పరి ష్కరించేందుకు సీఎం జగన్మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష పథకాన్ని ప్రారంభించారన్నారు.గృహాసారధులు,వాలంటీర్లు సమన్వయంతో టోకెన్ నెం బర్లు ఆధారంగా వారంలోపు సమస్యలు పరిష్కారం చేపేందుకు వైసీపీ ప్రభుత్వం జగనన్న సురక్ష పథకంతో మరొక అడుగు ముందుకు వేసిందని అన్నారు.వెంకటగిరి నియోజకవర్గంలో నారాలోకేష్ యువగళం పాదయాత్ర జగరహితంగా కొనసాగుతుందన్నారను.కలువాయి ఊరిపేరు కూడా పలకడం తెలియని లోకేష్ వెయ్యి మంది పట్టే స్థలంలో భారీ సభ ఏర్పాటు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు.మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ,ఎమ్మెల్యే ఆనం రామ నారాయణరెడ్డి ఇద్దరితో కలిసి లోకేష్ వెంకటగిరి అభివృద్ధి జరగలేదన్న వాస్తవాన్ని తెలిపారన్నారు. 2014 లో వైసీపీలో గెలిచే టీడీపీకి పనిచేసిన ఆనం రామ్‌నారాయణరెడ్డి ఇద్దరితో కలిసి లోకేష్ వెంకటగిరి అభివృద్ధే జరగలేదన్న వాస్తవాన్ని తెలిపారన్నారు. ఎర్రచందనం,ఇసుక మాఫియా ఎవరు చేశారో అందరికీ తెలుస న్నారు.అభివృద్ధి చేయనందుకే ఎమ్మెల్యేని సీఎం జగన్ దూరం పెట్టారని తెలిపారు.వెంకటగిరి అభివృద్ధిలో నేదురుమల్లి కుటుంబానికి ఉన్న ప్రాధాన్యత అందరికీ తెలుసన్నారు. 2004లో నేదురుమల్లి రాజ్యలక్ష్మీ మంత్రిగా వెంకటగిరి ప్రజలకు 50ఏళ్ల వరకు తాగునీటి సమస్య లేకుండా సమ్మర్ స్టోరేజ్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.ఏ విషయంపైన అయినా అధ్యయనం చేసి మాట్లాడాలని ఎవరో రాసిన స్క్రిప్టును చదవడం కాదని తెలిపారు.ప్రజలకు ఎదైనా మంచి చేయమని హితవు పలికారు.

## మృతుని కుటుంబానికి అండగా జనసేన



**నెల్లూరు,జూన్23 ప్రభాతవార్త-విద య** రంజాన్ పండుగరోజు హత్యకు గురైన మాబుల్లా కుటుంబానికి న్యాయం జరిగేవరకు తమ పార్టీ తరపున అండగా ఉంటామని జనసేన పార్టీ నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని స్థానిక వెంకటేశ్వరపురం రైలుకట్ట వీధిలోని భాదితుని ఇంటికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా సుజయ్‌బాబు మాట్లాడుతు మాబుల్లా హత్య జరిగి రెండు నెలలు కావస్తున్నా ఆ కుటుంబాన్ని ఎవ్వరూ ఆదుకోక పోవటం విచారకరమన్నారు. తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్, జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి ల దృష్టికి ఈ అంశాన్ని తీసుకువెళ్లి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చేస్తామన్నారు. ఈ హత్య కేసుకు సంబందించి తమ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి ని కలిసి వినతిపత్రం అందించనున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.